# SSC PUBLIC EXAMS – TELANGANA STATE

**MODEL PAPER-2**

**SUB : తెలుగు ప్రథమభాష** **Class: X** **Paper-II**

**Time : 2 hours 45 min** **Max. Marks : 40**

**సూచనలు :**

1. మొదటి 15ని॥లు ప్రశ్నాపత్రం చదవండి. అర్థం చేసుకోండి. మిగతా 2.30ని॥ల సమయంలో జవాబులు రాయండి.
2. అన్ని ప్రశ్నలకు జవాబులను, జవాబు పత్రంలోనే వ్రాయాలి.

## Part-A

**II అవగాహన-ప్రతిస్పందన (చదవడం-అవగాహన చేసుకోవడం) (20 మార్కులు)**

**అ) కింది పేరాను చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి. 5×1=5**

మహాబలుడైన మారుతి సూర్యునికి, మహేంద్రునికి, వాయువుకు, బ్రహ్మకు, ఇతర దేవతలకు నమస్కరించాడు. తన శరీరాన్ని పెంచాడు. ఒళ్ళువిరిచాడు. ప్రళయకాల మేఘగర్జనలా మహానాదం చేశాడు. చేతులను నడుము మీద ఉంచాడు. పాదాలను దట్టించాడు. చెవులను రికించాడు. తోకను విదల్చాడు. అంగదాది మహావీరులతో "వాయువువేగం"తో సాగిపోయే రామబాణంలాగ లంకకు వెళతాను. అక్కడ సీతామాతను చూడలేకుంటే అదేవేగంతో స్వర్గానికి వెళ్ళటం. అక్కడ కూడా మాత దర్శనం కాకుంటే రావణుని బంధించి తీసుకువస్తా. ఏదిఏమైనా, కార్యసఫలతతో తిరిగివస్తానని పలికాడు. ఒక్క ఉదుటున అంతరిక్షంలోకి ఎగిరాడు. శ్రీరామ కార్యమునకు వెళుతున్న హనుమంతునికి సూర్యుడు తాపాన్ని కలిగించలేదు. వాయువు చల్లగా ప్రసరించాడు. దేవతలు, గంధర్వులు మహర్షులు కీర్తించారు.

1. హనుమంతుడు ఎవరెవరికి నమస్కరించాడు?
2. హనుమంతుడు ఏవిధంగా లంకకు చేరుకున్నాడు?
3. ఎవరికోసం హనుమంతుడు వెళ్ళాడు?
4. హనుమంతుని ఎవరెవరు కీర్తించారు?
5. ఈ పేరాకు 'శీర్షిక' పెట్టండి?

**ఆ) కింది పేరాను చదవండి. ప్రశ్నలు తయారు చేయండి. 5×1=5**

డా॥ అందేశ్రీగారు పోతనగారు పుట్టిన వరంగల్లు జిల్లాలోని "రేబర్తి" గ్రామంలో జన్మించారు. అయన అతిసాధారణ నిరక్షరాస్య కుటుంబంలో జన్మించారు. ఆయన ప్రత్యేకించి ఏ పాఠశాలలోను, కళాశాలలోను

చదువకపోయినా, సహజసాహితీ జ్ఞాన సుగంధాన్ని సంపాదించాడు. ఆందెశ్రీగారు తన పాటలతో సభలలో లక్షలాది ప్రజలను పరవశింపచేశారు. ఆయన "వాకులమ్మ" అంటే సరస్వతికి వరపుత్రుడు. ఆయన 1995లో 'పాటల పూదోట' అనే లలిత గీతాల సంపుటిని వెలవరించి సాహితీ లోకంలో స్థిరమైన స్థానాన్ని సంపాదించాడు. ఆయన 'స్వర్ణకంకణ' సంత్కారాన్ని పొందారు.

6.

7.

8.

9.

10.

**ఇ) కింది ఏదైన ఒక పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి, ప్రతి పదార్థం రాయండి. 1×5=5**

11. కారే రాజులు.........................యిక్కాలమున్ భార్గవా! (లేదా)

ఆకంఠంబుగ ...................................తాపసుల్

**ఈ) కింది పద్యాన్ని చదివి అర్థం చేసుకొని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5×1=5**

'పూజకన్న నెంచ బుద్ధి నిధానంబు
మాట కన్న నెంచ మనసు ధృడము
కులముకన్న నెంచగుణ ప్రధానంబు
విశ్వధాభిరామ! వినురవేమ!

12. పూజకంటే ముఖ్యమైనది ఏది?
13. కులముకంటె ప్రధానమైనది ఏమిటి?
14. మాటకంటే ధృడమైనది ఏది?
15. ఈ పద్యానికి శీర్షికను పెట్టండి?
16. వేమన శతకాన్ని ఎవరు రాశారు?

## III సృజనాత్మకత - వ్యక్తీకరణ (10 మార్కులు)

**అ) కింది వానిలో రెండు ప్రశ్నలకు జవాబులు రాయుము. 2×5=10**

17. 'హరితహారమును' గురించి తెల్పుతూ కరపత్రం తయారు చేయండి?
18. నేలతల్లి ఆవేదనను "ఆత్మకథ" రూపంలో రాయండి?
19. మీ పాఠశాలకు విచ్చేసిన జిల్లా విద్యాశాఖాధికారిని ఇంటర్వ్యూ చేయడానికి "ప్రశ్నావళి"ని తయారు చేయండి?

## Part-B

సమయం : 30ని॥

**II బాషాంషాలు (పదజాలం, వ్యాకరణం)** **(10 మార్కులు)**

ఆ) కింది వానికి సరైన సమాధానం గుర్తును (అ/ఆ/ఇ/ఈ) బ్రాకెట్లో రాయండి. $20\times{}^{1}/_{2}=10$

1. "అభ్యుదయం'' ను సరిగా విడదీసిన పదాలను గుర్తించండి. ( )

   అ) అభ్య+ఉదయం ఆ) అభ్యు+ఉదయం ఇ) అభి+ఉదయం ఈ) అభ్యో+ఉదయం

2. కింది వానిలో "రుగాగమ సంధికి ఉదా॥ పదము గుర్తించండి. ( )

   అ) రామాలయం ఆ) దేవేంద్రుడు ఇ) జీవనుగాలు ఈ) బుద్ధిమంతురాలు

3. 'ఊపిరిరాడని'' ఇది ఏ సంధి పదము గుర్తించుము ( )

   అ) ఉత్వసంధి ఆ) ఇత్వసంధి ఇ) అత్వసంధి ఈ) సవర్ణదీర్ఘసంధి

4. అకారానికి ఇ,ఉ,ఋ,లు పరమైతే క్రమంగా ఏ,ఓ,.అర్.లు ఏకాదేశంగా వచ్చినపుడు ఏర్పడే సంధి ( )

   అ) సవర్ణదీర్ఘ ఆ) యణాదేశసంధి ఇ) గుణసంధి ఈ) వృద్ధిసంధి

5. "నగరము అనే అరణ్యం'' ఈ వాక్యము ఏ సమాసానికి చెందినది. ( )

   అ) రూపక సమాసం ఆ) ద్విగుసమాసం

   ఇ) ద్వంద్వ సమాసం ఈ) వివేషణ పూర్వపద కర్మదారయం

6. 'ద్విగు' సమాసానికి ఉదాహరణ కాని పదము ఏది? ( )

   అ) నాలుగు దిక్కులు ఆ) ఏడురోజులు ఇ) వనపాలకులు ఈ) నవరసాలు

7. "యయాతి చరిత్ర'' విగ్రహవాక్యాన్ని గుర్తించండి. ( )

   అ) యయాతిదైన చరిత్ర ఆ) యయాతి అనెడి చరిత్ర

   ఇ) యయాతి యొక్క చరిత్ర ఈ) యయాతికి చరిత్ర

8. "బహువ్రీహి'' సమాసానికి ఉదాహరణను గుర్తించండి. ( )

   అ) నీలవేణి ఆ) హృదయానుసారం ఇ) భారతదేశం ఈ) ప్రతిదినము

9. "నిప్పులో పడితే కాలు కాలుతుంది'' దీనిలోని అలంకారం ( )

   అ) లటానుప్రాస ఆ) వృత్యానుప్రాస ఇ) యమకం ఈ) ఛేకానుప్రాస

10. వృత్యానుప్రాసాలంకారం యొక్క లక్షణం గుర్తించండి. ( )

    అ) ఒకే అక్షరం పదాలు వాక్యాలు చివర రావడం

    ఆ) ఒకే అక్షరం, పదాలు అనేక సార్లు మళ్ళీ మళ్ళీ రావడం

    ఇ) హల్లుల జంట వెంట వెంటనే రావడం

    ఈ) ఒకే పదము అర్థబేధంతో రావడం

11. నానార్థాలను కలిగిన ఉండే అలంకారం ఏది? ( )

అ) శ్లేష ఆ) స్వభావోక్తి ఇ) అంత్యానుప్రాస ఈ) లటానుప్రాస

12. "సోముడు రాముని వలే గుణవంతుడు" దీనిలో ఏ అలంకారం గుర్తించుము ( )

అ) ఉత్ప్రేక్ష ఆ) రూపక ఇ) ఉపమా ఈ) స్వభావోక్తి

13. గీత పాటలు పాడడం నేర్చుకుంది, గీత బాగా పాటలు పాడింది. ( )

అ) గీతపాటలు నేర్చుకుండి. కాబట్టి బాగాపాడింది

ఆ) గీత పాటలు పాడటం నేర్చుకొని బాగా పాడింది.

ఇ) బాగా నేర్చుకొని బాగా పాడింది గీత

ఈ) గీత పాటలు నేర్చుకుండి అందువల్ల బాగా పాడింది.

14. డా॥ పాకాల యశోదారెడ్డి గారు ఎచ్చమ్మ కథలు రాశారు. కర్మణీ వాక్యాన్ని గుర్తించండి.( )

అ) ఎచ్చమ్మ కథలు డా॥ యశోదారెడ్డిగారు రాశారు.

ఆ) యశోదారెడ్డి గారు కథలు ఎచ్చమ్మ కతలు రాసింది.

ఇ) డా॥ పాకాల యశోదారెడ్డి గారి చేత ఎచ్చమ్మ కథలు రాయబడ్డాయి.

ఈ) డా॥ పాకాల యశోదారెడ్డి గారు రాశారు. ఎచ్చమ్మ కథలు

15. "నగరగీతం పాఠం అలిశెట్టి ప్రభాకర్ చేత రాయబడింది". కర్తరీ వాక్యం గుర్తించండి. ( )

అ) నగరగీతం పాఠం అలిశెట్టి ప్రభాకర్ రాశారు.

ఆ) అలిశెట్టి ప్రభాకర్ నగరగీతం పాఠం రాశారు.

ఇ) నగరగీతం పాఠంరాశారు అలిశెట్టి ప్రభాకర్

ఈ) నగరగీతం పాఠము అలిశెట్టి ప్రభాకర్ రాయబడెను.

16. "నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను" అన్నాడు శ్రీనివాస్ (పరోక్ష కథనం గుర్తించుము) ( )

అ) నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నానని శ్రీనివాస్ అన్నాడు.

ఆ) తాను తన దేశాన్ని ప్రేమిస్తున్నానని శ్రీనివాస్ అన్నాడు.

ఇ) తాను దేశాన్ని ప్రేమిస్తున్నానని అన్నాడు శ్రీనివాస్

ఈ) నా దేశాన్ని నేను ప్రేమిస్తున్న అన్నాడు శ్రీనివాస్.

17. "తెలుగులో రాయండని, తెలుగే మాట్లాడండని" టి.వి చానల్లో ప్రసారం చేశారు. ( )

(ప్రత్యక్షవాక్యం గుర్తించండి)

అ) "తెలుగులో రాయండని, తెలుగే మాట్లాడండని" టి.వి చానల్లో ప్రసారం చేశారు

ఆ) తెలుగులోనే రాస్తాను. తెలుగే మాట్లాడుతాను. టివి. చానల్లో ప్రసారం అయింది.

ఇ) తెలుగులో మాట్లాడమని రాయమని టి.వి. చానళ్ళు ప్రచారం చేశాయి.

ఈ) టి.వి. చానళ్ళు ప్రచారం చేశాయి. తెలుగులో రాయమని మాట్లాడమని

18. 'స,భ,ర,న,మ,య,వ, అనే గణాలు ఏ పద్యపాదానికి చెందినవి ( )

అ) చంపకమాల ఆ) శార్దూలం ఇ) మత్తేభం ఈ) సీసము

19. "ఆటవేలది'' పద్య గణాలు గుర్తించుము ( )

అ) 1,4 పాదాల్లో వరుసగా మూడు సూర్యగణాలు రెండు ఇంద్రగణాలు ఉంటాయి.

ఆ) ప్రాస నియము ఉంటుంది.

ఇ) 2,4 పాదాల్లో ఐదు సూర్యగణాలుంటాయి.

ఈ) 1,3 పాదాల్లో మూడు సూర్యగణాలు, రెండు ఇంద్రగణాలుంటాయి మరియు
2,4 పాదాల్లో అయిదు సూర్య గణాలుంటాయి.

20. భండన భీముడార్తజన బాంధముఁడు జ్వల బాణ తూణకో (ఈ పద్యపాదాన్ని గణవిభజన చేయగా వచ్చే గణాలేవి? ( )

అ) మ,స,జ,స,త,త,గ ఆ) న,జ,భ,జ,జ,జ,ర ఇ) భ,ర,న,భ,భ,ర,వ ఈ) స,భ,ర,న,మ,య,వ